LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

## వెల్లంకి వెంకటేశ్వరరావు & విజయకుమారి కాటరాక్ట్ కేంద్రం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విజయవాడలో ప్రారంభం

*శ్రీ ముఖేష్ కుమార్ మీనా, ఐఎఎస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు & వాణిజ్య (ఎఫ్ పి) విభాగ సెక్రెటరీ కేంద్రాన్ని ప్రారంభించారు*

**విజయవాడ, సెప్టెంబర్ 3, 2021:** విజయవాడ తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలోని సమగ్ర మరియు అంకితమైన, అత్యాధునిక శుక్ల సౌకర్యాన్ని ఇప్పుడు హైదరాబాదుకు చెందిన శ్రీమతి శ్రీదేవి మరియు శ్రీ సురేష్ చల్లా సౌజన్యంతో 'వెల్లంకి వెంకటేశ్వరరావు & విజయ కుమారి శుక్ల కేంద్రం'గా నామకరణం చేయబడింది. శుక్ల కేంద్రం సెప్టెంబర్ 3వ తేదీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు & వాణిజ్య (ఎఫ్ పి) విభాగ సెక్రెటరీ శ్రీ ముఖేష్ కుమార్ మీనా (ఐఎఎస్) చే ప్రారంభించబడింది.

భారతదేశంలో ద్వైపాక్షిక అంధత్వానికి కంటిశుక్లం అత్యంత ముఖ్యమైన కారణమని డాక్యుమెంట్ చేయబడింది. దేశంలోని ద్వైపాక్షిక అంధులలో 50-80% కారణం శుక్లం. ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకారం 2007 నుంచి 2019 వరకూ అంధత్వ ప్రాబల్యంలో 47% మరియు దృష్టి వైకల్యంలో 51.9% తగ్గింపుతో దృష్టి సంరక్షణలో భారతదేశం భారీ విజయాలు సాధించింది. ఈ అద్భుతమైన విజయం ఉన్నప్పటికీ, శుక్ల ఒక సవాలుగా కొనసాగుతున్నది.

రోగి మసకబారిన లెన్సును స్పష్టమైన కృత్రిమ లెన్సుతో మార్పిడిచేసే శస్త్రచికిత్స ఒక్కటే శుక్ల చికిత్సకు అందుబాటులో ఉన్న ఎంపిక. శుక్లం ఏ వయస్సువారినైనా ప్రభావితం చేయవచ్చు. శిశువులు మరియు చిన్న పిల్లలకుకూడా శుక్లం ఉండవచ్చు. పిల్లలలో శుక్ల శస్త్రచికిత్సకు అత్యున్నత నైపుణ్యం అవసరమవుతుంది. చూపు పునరుద్ధరణకు త్వరిత నిర్ధారణ మరియు చికిత్స కీలకం. ప్రక్రియ సరళమైనది మరియు శిక్షితులైన ఆఫ్థల్మాలజిస్టులు చేసినప్పుడు త్వరగా కోలుకోగలుగుతారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ "ఈ ప్రశంశనీయమైన ప్రారంభానికి నేను ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థను అభినందిస్తున్నాను. ఎల్విపిఇఐ ఒక ఉత్తమమైన సంస్థ. కంటి సంరక్షణా సేవలను అందించడంలోనేకాకుండా ప్రజలకు, ముఖ్యంగా అవసరంలో ఉన్నవారికి తన సేవలను అందించడంలో రాణిస్తున్నారు," అన్నారు శ్రీ ముఖేష్ కుమార్ మీనా. శ్రీ కుమార్ ఎల్విపిఇఐకి దీర్ఘకాల మద్దతుదారు మరియు శ్రేయోభిలాషి.

“పీడియాట్రిక్ ఆప్థల్మాలజిస్టులతోసహా అనుభవజ్ఞులైన, అర్హతగల వైద్య బృందంతో విజయవాడలోని ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా కేంద్రం కంటిశుక్లం చికిత్సకోసం అధునాతన, అనుకూలీకరించిన మరియు అత్యాధునిక శస్త్రచికిత్స పద్ధతులను అందిస్తున్నది. నిర్దుష్టత, భద్రత మరియు రోగి సంతృప్తి అంతిమ లక్ష్యం. ప్రారంభోత్సవంలో మాతో పాలుపంచుకుంటున్నందుకు శ్రీ ముఖేష్ కుమార్ మీనాగారికి మరియు ఉదారమైన మద్దతునిచ్చిన శ్రీమతి శ్రీదేవి మరియు శ్రీ సురేష్ చల్లాగార్లకు మేము ఎంతో రుణపడి ఉన్నాము,” అన్నారు డా అనసూవా గంగూలీ కపూర్, ప్రాంగణ అధిపతి, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విజయవాడ.

ఫిబ్రవరి 2011లో విజయవాడలో స్థాపించబడిన కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్విపిఇఐ 3వ తృతీయశ్రేణి కేంద్రం. స్థాపించినప్పటినుంచి కేంద్రంలో 722,242 ఔట్ పేషంట్లను పరీక్షించారు మరియు 35, 345 శుక్ల శస్త్రచికిత్సలతో సహా 73,941 శస్త్రచికిత్సలు చేసారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సూత్రాలకు అనుగుణంగా, కేంద్రంలో 50% సేవలు సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా పేదలకు ఉచితంగా అందిస్తున్నారు. రోగుల ప్రయోజనాలకై, ఎల్విపిఇఐ రాష్ట్ర ప్రభుత్వ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో చేరిందికూడా.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల ‘నేత్ర ఆరోగ్య పిరమిడ్’ నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

వెబ్ సైట్: www.lvpei.org

*ఫోటో శీర్షిక: శ్రీ ముఖేష్ కుమార్ మీనా, ఐఎఎస్, రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్య శాఖ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్; శ్రీ ఆత్మకూరి రామం, ఎగ్జిక్యూటివ్ వైస్-చైర్, ఎల్విపిఇఐ; డా అనసూవా గంగూలీ కపూర్; ప్రాంగణ అధిపతి, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, ఎల్విపిఇఐ, విజయవాడ; డా అరవింద్ రాయ్ మరియు డా సుషాంక్ అశోక్ భలేరావ్ మరియు కాటరాక్ట్ బృందం, ఎల్విపిఇఐ, విజయవాడ; మరియు దాత కుటుంబ సభ్యులు*